# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 27- ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 31 | పేజీలు 08 | వెల : 6/-


## అప్పుడు ఫ్రీ..

# ఇప్పుడు ఫీజులా?

- ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయండి
- సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ బహిరంగ లేఖ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'నాడు గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరిట దోపిడీ చేస్తోంద ని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫ్రీ అన్నారు. ఇప్పుడు ఫీజులెలా వసూలు చేస్తారు?' అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎల్ఆర్ఎస్ (భూముల క్రమబద్ధీకరణ) పథకాన్ని ఉచితంగా అమలు చేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి సోమవారం ఆయన బహిరంగ లేఖ రాశారు. 'బీఆర్ఎస్.. ఎల్ఆర్ఎస్ అయిపోయింది. ఎంఆర్ఎస్ (మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం) కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొస్తుందేమో? అని మీరు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల భారాన్ని ఎల్ఆర్ఎస్ పేరిట ప్రజలపై మోపే యత్నం చేస్తోందన్నారు. ఉచితంగా అమలు చేయాలంటూ.. మీతోసహా మీ కేబినెట్ సహచరులుగా ఉన్న భట్టి, ఉత్తమ్, సీతక్క, కోమటిరెడ్డి అన్నారు. గెలిస్తే ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేస్తామన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఉచితంగా అమలు చేయాలి' అని సీఎంను ఆయన డిమాండ్ చేశారు. ' అంతే కాకుండా ఎల్ఆర్ఎసను రద్దు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏకంగా హైకోర్టులో పిల్ దాఖలు చేసారు. ఎన్నికల్లో గెలిచేందుకు ప్రజలను మభ్యపెట్టి రెచ్చగొట్టేలా బహిరంగ సభల్లో ఊదరగొట్టిన మీరు, మీ మంత్రులు.. ఇప్పుడు మాటమార్చి ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలుచేయాలని



నిర్ణయించడం మీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం. మాది ప్రజాపాలన అని డబ్బాకొట్టుకుంటున్న మీకు 25.44 లక్షల దరఖాస్తుదారుల కుటుంబాల ఆవేదన కనిపించడంలేదా?' అనిప్రశ్నించారు. మాట తప్పిన ప్రభుత్వానికి చెంపపెట్టుగా రాష్ట్ర ప్రజలెవరూ ఒక్కరూపాయి కూడా ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించొద్దని ఆయన పిలుపునిచ్చారు.

## నన్ను కాల్చేయండి..

# కానీ ఆ స్కూల్‌ను కూల్చొద్దు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైడ్రా కూల్చివేతలు అక్రమణ దారుల గుండెల్లో రైళ్లు పరుగెస్తున్న వేళ మజ్లిస్ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం రాత్రి పాతబస్తీలోని ఒవైసీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మట్లాడుతూ బండ్లగూడలో గల ఫాతిమా ఓవైసీ కాలేజీని కూడా హైడ్రా కూల్చివేస్తుందన్న ప్రచారంపై ఆయన స్పందించారు. " కావాలంటే నాపై మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. ఆ స్కూల్‌ను కూల్చకండి. పేదలకు ఉచిత విద్య అందించేందుకు 12 బిల్డింగులు నిర్మించాం. 40 వేల మంది విద్యార్థులకు ఉచితవిద్యతో విద్యార్థులకు మంచి భవిష్యత్ అందిస్తున్నాం. పేద విద్యార్థుల ఆ పాఠశాల వరం లాంటిది" అని స్పష్టం చేశారు. ఇది ఓర్వలేని కొందరు అసూయ పడుతున్నారని, కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని అక్బరుద్దీన్ ఆరోపించారు. పేదల విద్యాభివద్ధికి చేస్తున్న కషి అడ్డుకోకూడదని విన్నవించారు. నాతో శత్రుత్వం ఉంటే రండి తుపాకీలతో కాల్చి నన్ను చంపేయండి. కానీ నేను చేసే మంచి పనిని మాత్రం నాశనం చేయొద్దు అని ఆయన భాబోద్వేగంతో విజ్ఞప్తి చేశారు.



### నాకు శక్తి లేక కాదు..

నేను బతిమిలాడుతున్నానంటే నాకు శత్రువులతో పోరాడే శక్తి లేక కాదు. నాపై దాడి జరిగింది. నా శరీర భాగంలో అన్ని గాయాలు ఉన్నాయి. అక్బరుద్దీన్ ఒవైసీ శత్రువులకు వెన్ను చూపే వ్యక్తి కాదు అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ వైరంతో తాము నిర్మించిన స్కూల్ కూల్చాలని కోరడం సరికాదని, వేలాది మంది విద్యాబుద్దులు నేర్చుకునే స్కూల్ నేలమట్టం అయితే వారి బంగారు భవిష్యత్ నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నానన్నారు. మా విద్యా సంస్థలను ఒకవేళ కూల్చినా కుతుబ్‌మినార్ కంటే ఎత్తైన భవనాలు నిర్మిస్తామని, నాపై కక్ష ఉంటే నన్ను కాల్చండి.. నాపై దాడులు చేయండి. నేను చేస్తున్న మంచి కార్యక్రమాలను మాత్రం అడ్డుకోవద్దు అని ఆయన పునరుద్ఘాటించారు.

## కుప్పకూలిన 35 అడుగుల శివాజీ విగ్రహం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

%మహారాష్ట్ర లోని సింధుదుర్గ్ జిల్లా రాజ్‌కోట్ ఫోర్ట్ లోని ఛత్రపతి శివాజీ మహరాజ్ 35 అడుగుల ఎత్తైన భారీ విగ్రహం సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో కుప్పకూలింది. గత ఏడాది డిసెంబర్ 4న నేవీడే సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఎంతో అట్టహాసంగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహం కూలిపోడానికి సరైన కారణం తెలియకపోయినా, గత రెండు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు , ఈదురు గాలులే కారణం కావచ్చని భావిస్తున్నారు. విగ్రహం కూలిపోడానికి కారణాలను నిపుణులు పరిశీలిస్తున్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎన్‌సీపీ (ఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు , మాజీ మంత్రి జయత్ పటేల్ ఆరోపించారు. నాణ్యతా ప్రమాణాలను పట్టించుకోకుండా కేవలం ప్రధాన మంత్రితో ఆవిష్కరించడం పైనే దృష్టి పెట్టిందని విమర్శించారు. విగ్రహ నిర్మాణంలో నాసిరకం ప్రమాణాలు పాటించినట్టు శివసేన (యూబీటీ) ఎమ్ఎల్ఏ వైభవ్ నాయక్ ఆరోపించారు. దీనిపై దర్యాప్తు సమగ్రంగా జరిపించాలని డిమాండ్ చేశారు.

# త్వరలో 35 వేల ఉద్యోగాలు భర్తీ

- సివిల్స్‌లో సత్తా చాటండి..
  తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరేయండి
- విద్యకు అధిక ప్రాధాన్యత రూ.ఐదు వేల కోట్లతో సమీకృత గురుకులాల ఏర్పాటు
- స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఏటా 20వేల మందికి నైపుణ్యాల్లో శిక్షణ
- 15 రోజుల్లో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల వీసీ పోస్టులతో పాటు ఇతర ఖాళీల భర్తీ :
- 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి
- సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన విద్యార్థులకు రూ.లక్ష ఆర్థికసాయం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"సివిల్స్‌లో తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరేయండి. ఈ ప్రభుత్వం మీది. అన్ని వేళలా మీకు అండగా ఉంటుంది. సివిల్స్‌లో బీహార్, యూపీ తదితర రాష్ట్రాల నుంచే ఎక్కువగా అభ్యర్థులు ఎంపికవుతున్నారు. ఈ సారి రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున విజేతలు కండి. మీ తల్లిదండ్రులకు, మీ ఊరికి, తద్వారా రాష్ట్రానికి మంచి పేరు తీసుకురండి" అని సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఉద్భోదించారు. సివిల్స్‌లో రాష్ట్రం నుంచి మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మంది అభ్యర్థులకు సింగరేణి సహకారంతో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పేరిట రూ.లక్ష ఆర్థిక సాయాన్ని సోమవారం హైదరాబాద్‌లోని సచివాయంలో డిప్యూటీ సీఎం భట్టితో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నుంచి అత్యధికంగా సివిల్స్‌లో ఉత్తీర్ణులవడం ద్వారా తెలంగాణ ప్రతిష్ఠను పెంచాలని ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించి.. ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. నిరుద్యోగులు, విద్యార్థుల ఉద్యమాలతోనే తెలంగాణ కల సాకారమైందని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 90 రోజుల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని తెలిపారు. మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నట్టు చెప్పారు. "సర్టిఫికెట్ కోర్సులకే విద్య పరిమితమవుతోంది. నైపుణ్యం లేకపోవడంతో నిరుద్యోగ సమస్య పెరుగుతోంది. చదువుకు తగిన శిక్షణ లేకపోవడంతో యువత ఉద్యోగావకాశాలను కోల్పోతున్నది. అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించుకున్నాం. కొంతమంది విజ్ఞుల సూచనతో దాని నిర్వహణకు ఇండస్ట్రీ డ్రివెన్ విధానం తీసుకున్నాం. అందుకే ఆనంద్ మహీంద్రాను చైర్మెన్‌గా నియమించాం. ప్రస్తుత విద్యా సంవత్సరంలో యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2వేల మందికి శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి శిక్షణ ఇస్తాం" అని సీఎం పేర్కొన్నారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసింది. గతేడాది రెసిడెన్షియల్ స్కూళ్లకు కేవలం రూ.3 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఫలితంగా వసతి గృహాల్లో సరైన మౌలిక వసతులు లేవు. అందుకే అన్ని రకాల మౌలిక వసతులతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలను ఒకే గొడుగు కిందికి తీసుకొస్తున్నాం. రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయబోతున్నాం. జాతీయ స్థాయి ప్రమాణాలతో వసతులు కల్పించ బోతున్నాం. ఇందుకోసం ఈ ఏడాది రూ.5 వేల కోట్లను కేటాయిస్తున్నాం" అని సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం ఒలంపిక్స్‌లో పతకాలు సాధించడంలో పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక పథకాలే లక్ష్యంగా క్రీడా పాలసీని తీసుకొస్తున్నామన్నారు. అదే క్రమంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. 15 రోజుల్లో అన్ని వర్సిటీలకు నూతన వైస్ ఛాన్సలర్లను నియమించడంతో పాటు ఇతర ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. "కొంతమంది విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. గతంలో కూడా విద్యార్థులను రెచ్చగొట్టి వాళ్లు లబ్ది పొందారు. వాళ్ల ఉద్యోగాలు పోతే తప్ప వారికి విద్యార్థులు, నిరుద్యోగులు గుర్తుకు రాలేదు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిరసనలు, ధర్నాలు అన్నింటికీ పరిష్కారం కావు. కొంతమంది కుట్రలకు పావు లుగా మారకుండా విద్యపై దృష్టి పెట్టండి" అని సీఎం వారికి విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలోని మేధో సంపత్తిని పెద్ద ఎత్తున ప్రోత్సహించి దేశానికి ఉపయోగపడేలా చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. గత సర్కార్‌లా కాకుండా తమ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఖమ్మం ఎంపీ రఘు రామ్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సింగరేణి సీఎమ్‌డీ బలరాం, సిగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

### మొత్తం 135 మంది

సివిల్స్ మెయిన్స్‌లో అర్హత సాధించిన 135 మంది అభ్యర్థులు లక్ష ఆర్థిక సాయానికి ఎంపికయ్యారు. ఇందులో 113మంది పురుషులుండగా 22మంది మహిళలున్నారు. వీరిలో 21 మంది జనరల్ కేటగిరీకి చెందినవారు కాగా, 62 మంది ఓబీసీ, 19 మంది ఎస్సీ, 33 మంది ఎస్టీ కేటగిరీకి చెందిన వారున్నారు.

TIMES OF VARTHA (27-08-24)MAA_times of varha main (13-2).qxd 8/27/2024 6:04 AM Page 2



# రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి

**బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**బిజెపి శాసనసభ పక్ష ఉప నేత**

**అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని బిజెపి శాసనసభ పక్ష ఉప నేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమంలో భాగంగా, త్వరలో నిర్వహించబోయే బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమంపై జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, త్వరలో జాతీయస్థాయిలో ప్రారంభమయ్యే బిజెపి సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త, ప్రతి గ్రామంలో, వార్డులలో ఇంటింటికి తీసుకువెళ్లి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ సభ్యత్వం పొందడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, భారీ ఎత్తున పార్టీ ఇచ్చిన లక్ష్యం మేరకు సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయకుండా, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక అనేక షరతులు పెట్టి, అర్హులైన రైతులకు రుణమాఫీ కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్కల్ల మల్లారెడ్డి, కొయ్యాల ఎమాజీ, మున్న రాజా సిసోడియా, ఎనగందుల కృష్ణమూర్తి, రజనీష్ జైన్, దుర్గం అశోక్, అమరాజుల శ్రీదేవి, బుస నరసింహులు, ముదాం మల్లేష్, అక్కల రమేష్, పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గస్తీ వాహన సిబ్బంది ఔదార్యం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో పోలీస్ గస్తీ వాహన సిబ్బంది రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి ఔదార్యం చాటారు. సోమవారం పట్టణంలోని కమ్యూనిటి హాల్ సమీపంలో కారు కు, ద్విచక్ర వాహనానికి జరిగిన ప్రమాదంలో గాయపడిన యువకుడిని గమనించిన అటువైపుగా వెళ్తున్న పోలీస్ గస్తీ వాహనంలోని ఏఎస్ఐ భగవత్, హెడ్ కానిస్టేబుల్ ఉత్తం, హెూంగార్డ్ దాసరి శ్రావణ్ కుమార్ లు ప్రథమ చికిత్స అందించి, ఆసుపత్రికి తరలించారు. అనంతరం యువకున్ని సంబంధీకులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా పోలీస్ గస్తీ వాహన సిబ్బందిని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పలువురు అభినందించారు.

## ఉరి వేసుకుని రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని రాజీవ్ నగర్ కు చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి సొన్నాయిల చిన్నయ్య(70) తన ఇంట్లో ఉరివేసుకొని, ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, చిన్నయ్య గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిస కావడంతో పాటు అతని ఇద్దరు కుమారులు ఎలాంటి పనులు లేక, చిన్నయ్య కుటుంబం ఆర్థికంగా కష్టాలలో ఉండడంతో, ఆదివారం మద్యం మత్తులో చిన్నయ్య తన భార్యతో గొడవపడి, అనంతరం తన పడకగదిలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించారు. గమనించిన చిన్నయ్య భార్య, అతని కుటుంబ సభ్యులు అతనిని కిందికి దించి, స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే చిన్నయ్య చనిపోయినట్లు నిర్ధారించారు. చిన్నయ్య పెద్ద కుమారుడు సొన్నాయిల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండలంలోని చిర్రకుంట గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిర్ర కుంట గ్రామస్తులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, గ్రామ మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య ల ఆధ్వర్యంలో 24 గంటలు భజన కార్య క్రమం నిర్వహించి, తమ భక్తిప్రపత్తులు చాటుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సోమవారం ప్రారంభమైన భజన కార్యక్రమం మరుసటి రోజు మంగళవారం వరకు నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భజన బృందం కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలో డ్రగ్ కల్చర్ విస్తృతంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీ లను ఏర్పాటు చేయాలని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె సూచించారు. సోమవారం జిల్లాలోని రామకృష్ణాపూర్ సంఘం పట్టణ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చాప కింద నీరు లాగా విస్తరిస్తున్న డ్రగ్స్ కల్చర్ తో యువత ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో మత్తు పదార్థాల వాడకం పెరిగిపోయిన దృష్ట్యా ప్రభుత్వం డీ అడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయాలన్నారు.డ్రగ్స్ కల్చర్ తో యువశక్తి నిర్వీర్య మవుతుందని, వారి జీవితాలను డ్రగ్స్ కల్చర్ బుగ్గిపాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి నుంచి బయటపడేందుకు దోహదపడే డీ అడిక్షన్ కేంద్రాలు కేవలం ఆల్కహాల్ ను మాన్పించే కేంద్రాలుగానే పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన డ్రగ్స్, గంజాయి మాఫియాను అరికట్టడానికి పాలకులు, ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వీటితోపాటు నార్కోటిక్స్, డ్రగ్ కంట్రోల్, పోలీస్ నిఘా విభాగం సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్లు తీవ్రం చేసి డ్రగ్స్ వ్యాప్తిని నిరోధించి, డ్రగ్స్ మాఫియా నుండి యువతను, విద్యార్థులను కాపాడాలని కోరారు. పాఠశాల, కళాశాలలో, ఎక్కువగా పేదవారు నివసించే బస్తీలలో, వాటి చుట్టుపక్కల ఉండే విద్యా సంస్థల సమీపంలో నిఘా పెంచి, విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు,న్యాయవాది ముల్కల కనకయ్య, సభ్యుడు ముత్తంగి రాజేష్ పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తితోనే సింగరేణి ముందుకు కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించినప్పుడే సింగరేణి అన్ని రంగాలు ముందుకు వెళుతుందని కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తెలిపారు. కార్పొరేట్ సేఫ్టీ జిఎం గా బాధ్యతలు స్వీకరించి, సోమవారం మొదటిసారి ఏరియాకు విచ్చేసిన ఆయనను ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, ఏరియా ఉన్నతాధికారులు ఘనంగా శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలుపుతూ, మొక్కను బహుకరించారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, కార్పొరేట్ సేఫ్టీ జిఎం గా చింతల శ్రీనివాస్ అనుభవంతో, సింగరేణిని ప్రమాదరహిత సింగరేణిగా మార్చడంలో ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఈ అండ్ ఎం ఏరియా ఇంజనీర్ వై వెంకటరమణ, ఐఈడీ డీజీఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా అధికారులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి


**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సంక్షేమ వసతి గృహాలలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించగా, ఈ సమావేశానికి కెవిపిఎస్ జిల్లా దూర్కే మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ వసతి గృహాలపై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు దాటిన, హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరకులంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వసతి గృహాలు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచకపోవడంతో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు రుచికరమైనటువంటి భోజనం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్లో విద్యార్థులకు ప్యాకెట్ మనీ నెలకి వెయ్యి రూపాయలు చెల్లించాలన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలంబిస్తున్న సందర్భంగా వసతి గృహాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించి, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి, పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల హాస్టల్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, సీజనల్ వ్యాధుల నుండి విద్యార్థులను కాపాడాలని కోరారు. లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే ధన్ పాల్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరంలో దుబ్బ శ్రీకృష్ణ దేవాలయంలో నిర్వహించిన ప్రతేక పూజా కార్యక్రమాలలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఆలయంలో మొదట గోపూజ చేసి ఆలయంలో ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నాగారం ఇంద్రాపూర్ నగర యాదవ సంఘం వారు నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతు ధర్మసంస్థపన కొరకు మహా విష్ణువు ఒక్కొక్క యుగంలో ఒక్కో అవతారం ఎత్తుతారని ద్వాపర యుగంలో ఎనిమిదో అవతారంగా శ్రీకృష్ణుడు జన్మించాడని, ప్రపంచాన్ని ధర్మ మార్గంలో నడిపించడానికి, ధర్మసంస్థపన కొరకు శ్రీ కృష్ణుడు నడిచిన ధర్మామార్గం సమస్త మానవాళికి నిదర్శం అని.. మహాభారతం, భగవత్ గీత మొత్తం శ్రీ కృష్ణుని జీవిత వృతంశమే అని చెప్పారు. ముఖ్యంగా భారతదేశం అంటేనే సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం అని చిన్నారుల దగ్గర నుంచి యువతి యువకులు శ్రీ కృష్ణ, గోపిక వేశాధారణలో ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని సంబరంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. నేడు ప్రపంచ దేశాలలో కూడా పెద్ద ఉత్సవంగా జరుపుకోవడం సంతోషం అని ధర్మో రక్షతి రక్షితః అంటే ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని అన్నారు. గోవుని దేవతగా పూజించే హిందువులు హిందువుల ఆరాధ్య దైవం అయినా గోవులని రక్షించాలని ప్రతి హిందూ కుటుంబం గోవులను సంరక్షించుకోవాలని ఇంటికో గోమాతను పెంచుకోవాలని సూచించారు. దేశం ధర్మ మార్గం వైపు నడవడానికి ఆ కృష్ణుడి ఆశీర్వాదం దేశ ప్రజలందరి పై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 16 డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక, శ్రీధర్, 9వ డివిజన్ కార్పొరేటర్ సాయి వర్ధన్, రాగి నారాయణ యాదవ్, నగర యాదవ్ సంఘం సభ్యులు, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ, కిరణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా చక్రేశ్వర శివ మందిరానికి భక్తులు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మందర్న,హున్సా,సోంపూర్ గ్రామస్తులు బోధన్ శ్రీ చక్రేశ్వర శివ మందిరానికి పాదయాత్రగా బయలు దేరారు.శ్రావణ మాసం సందర్భంగా సోమవారం సాలూర మండలంలోని హున్సా,మంధర్నా,సోంపూర్ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు,మహిళలు భజనలు,కీర్తనలు చేస్తూ కాలి నడకన బోధన్ చక్రేశ్వర శివాలయానికి వెళ్లారు.ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున భక్తులు పాదయాత్రగా చక్రేశ్వర శివాలయానికి వెళ్లడం ఆనవాయితీ కొనసాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పాదయాత్ర చేస్తున్న భక్తుల కొరకు మార్గం మధ్యలో నాగన్ పల్లి గ్రామం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,హున్సా పిఎసిఎస్ చైర్మన్ మంధర్నా రవి పండ్లు,తేనిటీ పానియాలు అందించారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
27-08-2024


# రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలి

### 29న మండల ధర్నాలు జయప్రదం చేయండి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న చేపట్టనున్న మండలాల ధర్నాలు విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేస్తామని హామీ ఇచ్చి ఆగస్టు 15న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసినట్టు ప్రకటించారు కానీ అనేకమంది రైతులు తమకు రుణమాఫీ వర్తించలేదని బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతూ ఆందోళన చెందుతున్నారని, రుణమాఫీ కాని వారి వివరాలను ఇవ్వాలని ప్రకటిస్తున్నదని, ఇది ఒక రకంగా రైతులను వంచించటమే అవుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు విమర్శించారు. అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీని వెంటనే చేయాలని, రైతులు రుణాలను రీషెడ్యూల్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని, మరింత రైతుల్లో ఆందోళన పెరుగుతుందని ఆయన అన్నారు. రైతులకు రుణాలు మాఫీ చేయటానికి నిధులు 31 వేల కోట్ల రూపాయలు అవసరం అని ప్రకటించి 18 వేల కోట్ల రూపాయలు విడుదల చేయటం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రుణ మాఫీ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిబంధనలు కూడా ఆటంకంగా ఉంటాయని ఆయన అన్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. రైతులందరికీ రుణమాఫీ చేయని పక్షంలో రైతుల పక్షాన సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలిపారు. అందుకొరకు ఈ నెల 29న మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని, రైతు రుణమాఫీ కానీ రైతులందరూ 29న జరిగే మండల ధర్నాల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు పి. వెంకటేష్, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీలకు వీసీలను ఎప్పుడు నియమిస్తారు



### తెలంగాణ యూనివర్సిటీ పిడిఎస్యు నాయకుడు రవీందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

యూనివర్సిటిలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్స్ లను ఎప్పుడు నియమిస్తారని తెలంగాణ యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ నాయకుడు రవీందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఓల్డ్ బాయ్స్ హాస్టల్లో పిడిఎస్యు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రెగ్యులర్ వీసీ నియామకాలు చేపట్టకపోవడం యూనివర్సిటీలో అభివృద్ధి పనులు జరగడంలేదని, నిత్యం సమస్యలతో యూనివర్సిటీలు కొట్టుమిట్టాడుతున్నాయని, ఇంచార్జి వీసీలు యూనివర్సిటీలను సందర్శించడం లేదని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రొఫెసర్లు పోస్టులను భర్తీ చేయాలని, నూతనంగా గర్ల్స్ హాస్టల్ లను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తే.యూ పి.డి.ఎస్.యూ నాయకులు వంశీ, యాదగిరి, మణికంఠ, సాయి ప్రకాష్ పాల్గొన్నారు.

## యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

### నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్ బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్స్‌లో అధికారులు ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ రైడ్స్ నిర్వహించడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని ఎస్.ఐ రమేష్ బాబు ఆయా గ్రామాల్లో సోమవారం పర్యటించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న యువకులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని సేవిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సేవించరాదని సూచించారు వ్యసనాలకు బానిసలుగా మారి ఈజీ మనీ కోసం లోన్ యాపులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని ఈతకు పలికారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. మండలంలో పలు ప్రదేశాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టి వాహనాల్లో గంజాయి అక్రమ బెల్లం పిడిఎస్ రైసు వంటి అక్రమ వ్యాపారాలు కొనసాగకుంట కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు వాహనాల తనిఖీ చేపట్టినట్టు తెలిపారు.




## మీర్ జావిద్ ఆలీకి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని క్రిసెంట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మీర్ జావిద్ ఆలీ ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్నారు. ఇటీవల హైదారాబాద్ లో జరిగిన ఎడ్యుకేషన్ లీడర్స్ సమ్మిట్ లో ఈ అవార్డు అందజేశారు.

## నారాయణ మృతికి

## చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ తీవ్ర దిగ్భ్రాంతి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంకెన నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతదేహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం అని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులుపెరిక నందు, కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, నేరడ మాజీ ఉపసర్పంచ్ దాసరి గోపాల్ రావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప, మైనార్టీ నాయకులు అఫ్జల్, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మజీద్, ,కొల్లి ప్రసాద్, పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల అవినీతిపై సిబిఐ,ఈడితో విచారణ జరిపించాలి

### పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




శ్రీ చైతన్య విద్యాసంస్థల అవినీతిపై సీబీఐ, ఈడితో విచారణ జరిపించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో ప్రత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌలిక వసతులు కల్పించకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని, ర్యాంకుల కోసం మార్కుల కోసం విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. అంతేకాకుండా గతంలో కుళ్లిన కూరగాయలతో వండుతున్నారని విద్యా శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా తప్పుడు డాక్యుమెంట్స్ తో అనుమతులు పొందారని ఫిర్యాదు చేసిన విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదని అన్నారు. ఇదిలా ఉండగా ఫైర్, గ్రౌండ్ అర్హతలు గల టీచర్స్ లేరని, స్టాఫ్ అందరికీ పి ఫ్ చెల్లించటం లేదని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన టాక్స్ లపై విచారణ చేపట్టాలని, 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ నిలిపివేస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు, శ్రీ చైతన్య పై చర్యలు తీసుకోకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు నిఖిల్, దేవిక, మనోజ్, ముక్త శ్రీ, రాజు పాల్గొన్నారు.

## శ్రీ చక్రేశ్వర శివాలయంలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం సోమవారం కావడంతో ఆలయ ప్రాంగణమంతా పెద్ద ఎత్తున భక్తులతో కిటకిట లాడింది. ఆలయంలో ప్రాతఃకాలం నుండే స్వామివారికి లఘున్యాస మహా రుద్రాభిషేకము, అభిషేకాలు, అర్చనలు, మంగళ హారతులు, అన్న పూజా కార్యక్రమం నిర్వహించారు. బోధన్ మండల పరిసర గ్రామాల నుండి ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా భక్తులు దిండియాత్రగా కాలినడకన అత్యంత భక్తి శ్రద్ధలతో భగవన్నామస్మరణతో ఆలయానికి చేరుకుని, భజనలు, పూజలు నిర్వహించారు. బోధన్ మండల తహసిల్దార్ విఠల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ మహరాజ్, అర్చకులు మహేష్ , మారుతి మందిర్ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజ్, జేఏఓ రాములు, భక్తులు హరికాంత్ చారి, భూమేష్, మహేష్, శ్రీను, రాజు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ అవార్డుకు గంధం రాజేష్ ఎంపిక..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




డా.బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు-2024 సంవత్సరానికి గాను బోధన్ పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర గోసంగి సంఘం అధ్యక్షులు, గంధం రాజేష్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బి.ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం "బహుజన సాహిత్య అకాడమీ" వారు ప్రతి ఏటా ప్రజాఉద్యమకారులకు, సంఘసేవకులకు,రచయితలకు,కవులకు,స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. బహుముఖ ప్రజ్ఞశాలి, దళిత జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులు, జర్నలిస్ట్, యాంకర్, దళిత ఉద్యమకారుడు, దళిత కులాల్లో ఒకటైన గోసంగి కుల రాష్ట్ర అధ్యక్షుడిగా ఆ కులానికి అందిస్తున్న సేవలను గుర్తించి గంధం రాజేష్ ను సెలెక్షన్ కమిటీ నేషనల్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 5న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ లో డా.బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును గంధం రాజేష్ కు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సౌత్ ఇండియాలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600మంది డెలిగేట్స్ హాజరైవుతారని తెలిపారు. ఈ అవార్డు లెటర్ ను అందజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం.గౌతమ్,రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, నిగులపు లింగన్న తదితరులు ఉన్నారు.

# షరతులు లేని రుణమాఫీ అమలు చేయాలి

### ఏఐకెఎస్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండపర్తి.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 2లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధానకార్యదర్శి కొండపర్తి గోవిందరావు డిమాండ్ చేశారు. సోమవారం చింతకాని సీపీఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు లక్షల రుణమాఫీ కేవలం 50శాతం మాత్రమే పూర్తవగా ఖమ్మం జిల్లాలో 30శాతం మాత్రమే అమలైందన్నారు. జిల్లాలో 3,71,152 మంది రైతులకు గాను 1,15,343 మంది రైతులు మాత్రమే రుణమాఫీ నుంచి విముక్తులయ్యారని దీంతో మిగిలన రైతులు తీవ్ర నిరాశ, ఆందోళనకు గురవుతున్నారన్నారు. రేషన్ కార్డు, పట్టాదారు పాస్బుక్, పీఎంకిసాన్ నిబంధనలు, రూ. 2లక్షల పైబడి ఉన్న మొత్తం చెల్లిస్తేనే రుణమాఫీ వర్తిస్తుందనే నిబంధనల వల్ల లక్షలాది మంది రైతులు రుణమాఫీకి దూరమవుతున్నారన్నారు. అర్హులైన ప్రతి రైతులకు రుణమాఫీ తప్పక చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెబుతన్నా వ్యవసాయాధికారులకు దరఖాస్తులు చేసుకుంటున్నా ఎప్పుడు రుణమాఫీ అవుతుందో స్పష్టత లేదన్నారు. రేషన్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, పిఎంకిసాన్ నిబంధనలు లాంటి షరతులు ఎత్తివేసి అందరికీ రుణమాఫీ అమలు చేయాలని, రూ. 2లక్షల పైబడి ఉన్న రుణం మొత్తం చెల్లించాలనే నిబంధనల నడలించాలన్నారు. మహణీ పై ఇచ్చిన వంట రుణాలు, చనిపోయిన రైతుల వంట రుణాలను కూడా బేషరుతుగా రద్దు చేయాలన్నారు. నిర్దిష్ట సమయంలో కుటుంబ నిర్ధారణ, సాంకేతిక సమస్యలు వరిష్కరించి అందరికి రుణమాఫీ పూర్తి చేయాలన్నారు. ఈ నేపద్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు రైతు రుణమాఫీ షరతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి రవీంద్రబాబు సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున రావు,జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి,కొత్తపల్లి రమేష్,వెంకటి,పాషా పాల్గొన్నారు





జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
27-08-2024


# ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకు రక్షణ కల్పించాలి

## పీజీ విద్యార్థిని మౌనిత దెబ్నత్ అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి..జగదీశ్వర్ గౌడ్




**టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్ నందు యూత్ కాంగ్రెస్ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల శాంతి ర్యాలీలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ జూనియర్ డాక్టర్లకు రక్షణ కల్పించాలని,మౌనిత దెబ్నత్ కుటుంబానికి న్యాయం చేయాలని యువకులు నినదించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే దోషులను శిక్షించాలని,ఎంతో ఉజ్వలమైన భవిష్యతు కలిగి ఒక డాక్టరగా సమాజానికి ఎంతో సేవ అందించాల్సిన మౌనిత దెబ్నత్ జీవితం ఈ విధంగా ముగిసిపోవడం చాలా బాధాకరమని అన్నారు,ఇంతటి దుర్మార్గనికి ఒడికట్టిన వారిని తక్షణమే శిక్షించాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు..స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు.ఆఖరికి ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకు ఆసుపత్రిలో రక్షణ లేకుండా పోతోందని,విధుల్లో ఉన్న డాక్టర్లే అత్యాచారానికి గురవుతుంటే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ,డివిజన్ యువకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా పేరుతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు



**టైమ్స్ ఆఫ్ వార్త – చౌటుప్పల్**

హైడ్రా పేరుతో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అందులో భాగంగానే జనగామ శాసనసభ్యులు విద్యా సంస్థల చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందినటువంటి అనురాగ్ విద్యాసంస్థల నిర్మాణాలు అక్రమమని ఎలాంటి అనుమతులు లేవు అని హైడ్రా నోటీసులు ఇవ్వడం కేసులు పెట్టడం వెనుక రాజకీయ ప్రమేయం ఉందని రాజకీయ కక్ష సాధింపు చర్యలను తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాము ప్రభుత్వం నుండి అన్ని రకాల అనుమతులు తీసుకొని అనురాగ్ విద్యా సంస్థల నిర్మాణం జరిగిందని కేవలం ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యే కావడంతో రాజకీయ ఆకాశతోనే ప్రతిపక్ష పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక విద్యాసంస్థలపై విష ప్రచారం చేయడంతో పాటు కుట్ర చేస్తున్నారని తెలంగాణ సమాజం పూర్తిగా గమనిస్తుందని బ్లాక్మెయిల్ కక్ష సాధింపు రాజకీయాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తొలి నాళ్లలోని పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి కుటుంబ సభ్యుల మీద కేసులను నమోదు చేయడం అందరికీ తెలిసిన విషయమేనని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తుందని ఇలాంటి చర్యలను పార్టీ శ్రేణులు తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని కోరుతున్నాను హైడ్రా పేరుతో తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం హై డ్రామా చేస్తుందని ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక పనికిరాని కార్యక్రమాలను ముందుకెట్టుకొని ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో బ్లాక్మెయిల్ పాలన కక్ష సాధింపు పాలన దుర్మార్గ పైన పాలన కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. తెలంగాణ ఉద్యమం సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి గారు జైలుకు వెళ్లిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాము విద్యార్థి నాయకునిగా చిన్నప్పటి నుంచి కష్టపడి పైకి రావడం జరిగిందని తెలంగాణ ఉద్యమంలో కూడా రాజేశ్వర్ రెడ్డి పాత్ర ప్రమేయం ఉందని అలాంటి వాళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉందని ఈ సందర్భంగా ఉప్పు కృష్ణ తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు.

## సెప్టెంబర్ 1న అండర్ 25 క్రికెట్ క్రీడాకారుల ఎంపిక



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్**

టి సి ఏ నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న అండర్ 25 క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహించనున్నట్లు టిసిఏ నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ సయ్యద్ నయీమ్ తెలిపారు. ఈ ఎంపికలు నిజామాబాద్ జిల్లాలోని బోధన్ లో గల శక్కర్ నగర్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ గ్రౌండ్ లో నిర్వహించనున్నమన్నారు. త్వరలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్ 25 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీ కోసం జిల్లా జట్టు ఎంపికలు చేపడుతున్నామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎస్ ఎస్ సి మెమో, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలను వెంట తీసుకొని ఉదయం 9 గంటలకు శక్కర్ నగర్ లోని ఎన్ఎస్ఎఫ్ గ్రౌండ్ లో గౌరవ్ శర్మకు రిపోర్ట్ చేయాలన్నారు. మిగతా వివరాల కోసం 8328658545, 9398111700 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## సీతంపేటలో రాయితీ బస్ పాసుల పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

సీతంపేట గ్రామంలో ఖమ్మం డిపో వారి ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగులకు రాయితీ బస్ పాసులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది రవీంద్రనాథ్,మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, భుజంగర్, పుల్లయ్య, గ్రామస్తులు మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగిలేటిని కలిసిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు..




**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్యాకేజీ నెంబర్ 15, 16 లో కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కై జరుపుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు.ఉపేందర్ సాహు, మిర్యాల నాగరాజు, దారేల్లి రమేష్.

## డిపో 2 మేనేజర్ సాయన్నకు "ప్రగతి చక్రం" అవార్డు




**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ 2వ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎన్. సాయన్నకు "ప్రగతి చక్రం" అవార్డు లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో "ప్రగతి చక్రం" అవ్వార్డులను హైదరాబాద్ లోని ఆర్టీసీ కళాభవన్ అందజేసారు. జోనల్ స్థాయిలో 2023 – 2024 సంవత్సరానికి గాను ఉత్తమ డిపో మేనేజర్ గా డిపో మేనేజర్ నిజామాబాద్ – 2 ఎన్. సాయన్న ఎంపికయ్యారు. ఈసందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ చేతుల మీదుగా ఉత్తమ డిఏం అవార్డును అందుకున్నారు.

## ఎడపల్లి మండలంలో కన్నుల పండువగా ఉట్టి కొట్టే కార్యక్రమం

**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**





శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు గోకులష్టమి వేడుకలు ఘనంగా జరుపు కొన్నారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ప్రజలు తమ తమ ఇండ్లలో శ్రీ కృషుని ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాసాలు పాటించారు. సాయంత్రం మండలంలోని పలు గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో ప్రజలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉట్టి కొట్టెందుకు యువకులు పోటీ పడ్డారు.హనుమాన్,మహాలక్ష్మి, ఆలయాల్లో, ప్రత్యేకంగా భజనలు చేస్తూ యువకులు ఉట్టి కొట్టెందుకు ఉత్సాహం చూపారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

## ఎడపల్లిలో వ్యక్తి అదృశ్యం...

**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**



ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఈనెల 23 నుండి కనబడడం లేదని ఆవ్యక్తి భార్య ఫిర్యాదు చేసినట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి.. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన బర్దిపూర్ సుమన్ (38) అనే వ్యక్తి ఈ నెల 23న భార్యతో గొడవపడి బయట కు వెళ్లిన తన భర్త తిరిగి రాక పోవడంతో బంధువుల ఇళ్లలో వాకబు చేసినా వివరాలు లభించకపోవడంతో బర్దిపూర్ సుమన్ భార్య బర్దిపూర్ సంగీత శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. సంగీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త – పుట్టపాక**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పుట్టపాక గ్రామంలో యాదవ్ సంగం అధ్యక్షుని ఆధ్వర్యములో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వేడుకల్లో పాల్గొన్న యాదవ సంగం సభ్యులు అధ్యక్షుడు నెల్లికంటి రాములు. పెద్దగొల్ల కొత్త వెంకటయ్య. ముంత శంకర్. వాంగూరి లింగయ్య. పెంబల్ల కృష్ణ. వంగూరీ మల్లేష్ .కొత్త శ్రీను.కొత్త శ్రవణ్.కొత్త విజయ్.కొత్త రాజు.బాయిని మహేష్.కొత్త శేషయ్య. గాజుల మహేష్. తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం**

సంస్థాన్ నారాయపురం మండల కేంద్రంలో శ్రీరాములింగేశ్వర దేవాలయం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు శ్రీ గోకుల్ గొర్రెల కాపుల సహకార సంఘం మరియు యాదవ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై జగన్ హాజరై ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా దేవుడిని ఊరేగింపు నిర్వహించడం జరిగింది. పులిహోర ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బచ్చనగోని గాలయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు ఉబ్బు బాలరాజు యాదవ్,కార్యదర్శి కడారి మల్లేష్ యాదవ్ సంఘం సభ్యులు సోమనబోయిన ఐలయ్య యాదవ్, జక్కల వెంకటేశం యాదవ్, గవ్వల జంగయ్య యాదవ్, మాజీ అధ్యక్షులు అందే యాదయ్య, జక్కల యాదయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సోమనబోయిన చంద్రశేఖర్ యాదవ్, సభ్యులు బైక్ ని నరేందర్ యాదవ్, అందిట నరేష్ యాదవ్, సోమనబోయిన కృష్ణ కుమార్ యాదవ్, లింగస్వామి యాదవ్, నిరంజన్, గంటిల శేఖర్, జక్కల శ్రీశైలం, గవ్వల సందీప్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి మండల కేంద్రంలో పీ.ఎస్.ఆర్, కే.బీ.ఆర్.సుడిగాలి పర్యటన...

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**





బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రలో సోమవారం పర్యటించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , ఆగ్రోస్ చైర్మనకాసులబాలరాజు .ముందుగా కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ )నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని నూతన చైర్మన్ గైక్వాడ్ హన్మంతు కి పాలకవర్గ సభ్యులకు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీపై వ్యవసాయ శాఖ అధికారులతో రైతువేదిక లో సమీక్ష సమావేశం నిర్వహించారు.పోచారం భాస్కర్ రెడ్డి అభిమానులు నిర్వహించిన పివిఆర్ వాలీబాల్ టోర్నమెంట్ హాజరై ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, రైతులు, క్రీడాకారులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ పట్టణంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాన్సువాడ ఇస్కాన్ ప్రతి నిధులు ప్రధాన వీధుల్లో తిరుగుతూ శ్రీకృష్ణుని గొప్పదనాన్ని,శ్రీ కృష్ణాష్టమి గొప్ప దనాన్ని భక్తులకు వివరించారు. శ్రీకృష్ణ భగ వానునికి అను కూలంగా నినాదాలు చేశారు అయ్యప్ప ఆలయంలో ఉట్టి కొట్టే మహోత్సవం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ భగవాన్ వేషధారణలో తయారై వచ్చి ఉట్టిగొట్టారు. శ్రీకృష్ణుని డీజే పాటలతో భక్తులు నృత్యాలు చేస్తూ ఆనందభరిత వాతావరణం లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించుకున్నారు. అలాగే సంగమేశ్వర్ కాలనీ శ్రీ కనక దుర్గాదేవి ఆలయం వద్ద యువకులు ఉట్టిగొట్టే మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటీ ప్రతి నిధులు,అమ్మ స్వాములు, భక్తులు యువకులు, కాలనీవాసులు,హిందూ బంధువులు, అందరు భారీ సంఖ్యలు హాజరై తీర్థ,ప్రసాద,నైవేద్యములు స్వీకరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారు.

# సమిష్టి కృషితో నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలి





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణి ఉద్యోగులు ఎల్లప్పుడు రక్షణతో కూడిన నిర్ధేశిత లక్ష్యాలు చేరుకోవడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్ సూచించారు. ఏరియా పర్యటనలో భాగంగా సోమవారం ఆయన ఏరియాలోని కేకే ఓసీపి ని ఏరియా జిఎం జి దేవేందర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి వ్యూ పాయింట్ నుంచి గనిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అదేవిధంగా బదిలీపై వెళ్తున్న కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి రమేష్ ను ఓసిపి అధికారులు ఉద్యోగులు ప్రతినిధులు ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా, ఈ అండ్ ఎం ఏరియా ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, కేకే ఓసిపి యాక్టింగ్ ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, ఓసిపి ప్రాజెక్ట్ ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, మేనేజర్ వీరయ్య, వైసిపి అధికారులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బోర్లం గ్రామ శ్రీ ఆది బసవేశ్వర ఆలయంలో నారాయణఖేడ్

## ఎమ్మెల్యే పెద్ద పట్లోళ్ల సంజీవరెడ్డి దంపతులచే ప్రత్యేక పూజలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ శ్రావణి దేవేందర్ రెడ్డి నివాసాని కి వచ్చిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే పెద్ద పట్లోళ్ల సంజీవరెడ్డి.ముందుగా మాజీ ఎంపిటిసి శ్రావణి దేవేందర్ రెడ్డి నివాసంలో తేనేటి విందు స్వీకరించి శ్రీ ఆదిబసవేశ్వర ఆలయానికి బయలుదేరారు. శ్రావణమాసచివరిసోమవారంరోజు శ్రీ ఆది బసవేశ్వర ఆలయంలో ప్రత్యేక అభిషేకం, అర్చన,పూజలు చేసి శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ జి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం మాజీ ఎంపీటీసీ శ్రావణి దేవేందర్ రెడ్డి ఘనంగా శాలవతో సన్మానం చేసి శివుని అంజనేయ స్వామితో కూడిన ప్రతిమను ఎమ్మెల్యే పెద్దపట్లోళ్ల సంజీవరెడ్డి కి బహూకరించడంజరిగింది. ఈకార్యక్రమంలో పి దేవేందర్ రెడ్డి (ఉద్యమ ఫోరం డివిజన్ ప్రధాన సలహాదారు ) శ్రీధర్ పూజారి,గుజ్జరి రంజిత్ కుమార్, నెర్రేవిష్ణువర్ధన్, వినయ్ కుమార్ ,పవన్ ,మన్నే పెద్ద సాయిలు, మాజీసదర్స్ మహబూబ్ దడిగేఅహ్మద్, మజీద్ సెక్రటరీ సయ్యద్ మంజూర్, మంద వీరేశం, ఎర్రోళ్ల చిన్న రాములు, లింగమల సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## చందూర్ మండల కేంద్రంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**




బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల కేంద్రంలో హనుమాన్ కాలనీ లోని యాదవ సంఘం యూత్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. యువకులు ఉట్టి కొట్టే మహోత్సవం అందరినీ ఆకట్టుకుంది .ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ అధ్యక్షులు ప్యారం అశోక్ యాదవ్, గుర్ల భూమయ్య, ఇళ్తం సాయిలు, గుర్ల సాయిలు, ప్యారం రమేష్ , గుర్ల శంకర్, గుర్ల చిన్న సాయిలు, వై .సాయిలు యాదవ, సంఘం యువకు లు, హనుమాన్ కాలనీ యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## కుర్నాపల్లిలో ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక తనిఖీలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**
ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో సోమవారం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టారు.గుర్తుతెలియని వ్యక్తులు అందించిన సమాచారం మేరకు బోధన్ ఎక్సైజ్ సీఐ పవన్ గౌడ్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో బెల్ట్ షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కుర్నాపల్లిలో దేశీదారు అమ్మకం కొనసాగితుందనే సమాచారం అందిందని దీనిపై తనిఖీ నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో గంజాయి గానీ గుడుంబా గానీ దేశీదార్ వంటివి అమ్మకాలు జరిపినట్లైతే చర్యలు తప్పవని చట్టరీత్యా చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.ఈతనిఖీల్లో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘోర విషాదం..డ్యామ్ కూలి 60 మంది మృతి!

**హైదరాబాద్ :** ఆఫ్రికా దేశం సూడాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. భారీ వర్షాలకు తూర్పు ప్రాంతంలోని అర్బాత్ డ్యామ్ కూలిపోయింది. ఈ ప్రమాదంలో కనీసం 60 మంది మరణించి ఉంటారని, ఎంతో మంది గల్లంతయ్యారని అక్కడి అధికారులు వెల్లడించారు. ఇళ్లు, వాహనాలు కొట్టుకుపోయాయని, సహాయక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.



## భక్తులతో కిటికీటలాడిన శైవ క్షేత్రాలు...

### శివనామ స్మరణతో మారుమోగిన ప్రాంగణాలు..

### ప్రత్యేక పూజలు... అన్న ప్రసాద వితరణ..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని మండలాలు గ్రామాలలో గల శివాలయాలు (శైవ క్షేత్రాలు) భక్తులతో కిటకిటలాడాయి శ్రావణమాసం చివరి సోమవారం కావడం, శ్రీకృష్ణాష్టమి సందర్భంగా సెలవు ఉండటంతో పిల్లలు పెద్దలు భక్తులందరూ సహా కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో తరలివచ్చి శివుని దర్శించుకున్నారు. శివనామస్మరణతో శివాలయ ప్రాంగణాలు మారుమోగాయి. శివునికి ప్రత్యేకంగా జలాభిషేకం, పంచామృత అభిషేకం, భస్మాభిషేకం, రుద్రాభిషేకం, నిర్వహించి పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. బాన్సువాడ గ్రామీణ మండలం సోమలింగేశ్వర ఆలయం, బోర్లం శ్రీ ఆది బసవేశ్వర ఆలయంతో పాటు సంగమేశ్వర ఆలయం, అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో కొలువుదీరిన ద్వాదశ జ్యోతిర్లింగాలు, దేశాయిపేట్ హనుమాన్ మందిరంలో కొలువుదీరిన ద్వాదశ జ్యోతిర్లింగాలకు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో వారికి అవసరమగు అన్ని మౌలిక వసతులను ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటీ ప్రతినిధులు, శివ భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## హైడ్రా పనితీరును స్వాగతించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

### మీ పని తీరుకు నా మద్దతు కానీ పేద ప్రజలను ఇబ్బంది పెట్టద్దు : కృష్ణా రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



హైడ్రా ఏర్పాటును స్వాగతిస్తూనే ఆ సంస్థ పని తీరు, విధి విధానాల పై కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణా రావు ప్రశ్నలని సంధించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెరువుల సంరక్షణకు హైడ్రా ఏర్పాటును స్వాగతిస్తున్నామని అన్నారు. చెరువుల సంరక్షణకు ఎఫ్టీల్, బఫర్ జోన్లలో ఉన్న నిర్మాణాలు తొలగించటమే కాకుండా నాళాల ఆక్రమణలపై సైతం దృష్టి పెట్టి, చెరువులను అభివృద్ధి పరచాలని సూచించారు. నగరంలో అనేక మంది కేవలం భవనానికి స్థలానికి అనుమతులు ఉన్నాయా లేవా అంటూ ఇండ్లు కొనుగోలు చేశారని, అవి చెరువు ఆక్రమణలో ఉన్నట్లు ఇప్పుడు కూల్చి వేస్తున్నారని, ఇండ్లను కొనుగోలు చేసిన వారిలో పేద, మధ్యతరగతి, ఉద్యోగస్తులు సైతం ఉన్నారని, వారికి ప్రభుత్వం ఏ విధంగా న్యాయం చేస్తుందని ప్రశ్నించారు. కూకట్‌పల్లి మైసమ్మ చెరువులో ఉన్న శ్మశాన వాటికకు, 40 ఏళ్లుగా ఉన్న మందిరానికి సైతం అధికారులు నోటీసులు అందచేయటం శోచనీయమని అన్నారు. ఆ మైసమ్మ చెరువులో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పట్టాలు అందజేయటంతో, వారు రాజీవ్ గాంధీ నగర్ అనే బస్తీ పేరిట ఇండ్లను నిర్మించుకొని ఉ ంటున్నారని, ఇప్పుడు వారి పరిస్థితి ఏమవుతుందని ప్రశ్నించారు. చెరువుల పరిరక్షణకు ఓ నోడల్ ఆఫీసర్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కమిటీలు ఏర్పాటు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## సక్సెస్ మీట్ నిర్వహించిన దేవి శ్రీ టెలి సర్వీసెస్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**
దేవిశ్రీ టెలి సర్వీసెస్ లో పదివేల మంది వినియోగ దారులు చేరిన సందర్భంగా, సంస్థ నిర్వాహకులు రెల్లాబోయిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో కూకట్పల్లి గోకుల్ ఫ్లాట్స్ లో సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రెసిడెంట్ బీసీఎన్ న్యూస్ ఛానల్ చైర్మన్ మిద్దెల జితేందర్ తెలంగాణ కేబుల్ ఇంటర్నెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేగల సతీష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంతరావు, బీసీఎన్ న్యూస్ ఛానల్ మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ అల్లా మహేష్, దేవిశ్రీ టెలికాం సర్వీస్ సిటిఓ శ్రవణ్ కుమార్, సీఈఓ పవన్ కుమార్, ఏపీ మార్కెటింగ్ హెడ్ రమణయ్య ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.




### వినాయక చవితి ఉత్సవాల్లో నిబంధనలు తప్పనిసరి..

## పండుగను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సమస్యలు, ఆటంకాలు సృష్టించకుండా, జరుపుకోవాలి.. బాలానగర్ సీఐ నవీన్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



గణేష్ నవరత్రురాలను పురస్కరించుకొని మండపాల నిర్వాహకులు, వివిధ మత పెద్దలు, స్థానిక నాయకులు, నిర్వాహకులతో పీస్ కమిటీ సమావేశం బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు నేత్రుత్వంలో సీఐ ఆధ్వర్యంలో స్టేషన్ నందు నిర్వహించారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో వినాయక చవితి శాంతిభద్రతల నేపథ్యంలో సోమవారం శాంతి సమావేశం జరిగింది. వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సమస్యలు, ఆటంకాలు సృష్టించకుండా, సామరస్యంగా జరుపుకోవాలని బాలానగర్ సీఐ నవీన్ కుమార్ సూచించారు. ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఇతరుల మనోభావాలను గౌరవిస్తూ శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. అందుకు అన్ని వర్గాల వారు సహకరించాలన్నారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసే వారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, తప్పనిసరిగా పోలీస్, విద్యుత్ శాఖలకు ముందస్తు సమాచారం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. గణేష్ మండపాల వద్ద డీజే సౌండ్ నిషేధించామని తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేష్ కుమార్, లాఅండ్ ఆర్డర్ ఎస్ఐలు హాజీ మియా, ముఖ్బుల్ పాషా, రాంనారాయణ్, సంధ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు...

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా బాలనగర్ డివిజన్ ఇందిరా నగర్ లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఈకార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, లక్ష్మయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూకట్ పల్లి కమలప్రసన్న నగర్ కాలనీ లోని ఇస్కాన్ టెంపుల్ లో ఘనంగా నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్యఅతిధిగా ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులందరితో కలిసి అభిషేకాలు అర్చనలతో హరే రామ హరే కృష్ణ సంకీర్తనలతో స్వామి వారిని ప్రార్థించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యశోదా శ్రీకృష్ణుని ఆశీర్వాదం ఎల్లవేళ లా మనందరిపైన ఉండాలని కోరుకుంటూ, ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియచేసారు. కృష్ణాష్టమి పండుగను అత్యంత సుందరంగా ఘనంగా నిర్వహించిన కూకట్పల్లి ఇస్కాన్ ఆలయ పెద్దలకు అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ఆలయ ప్రెసిడెంట్ మహాశృంగదాసు, జై శ్రీ కృష్ణ ప్రభు జి, మనోజ్ ప్రభు జి, శ్రీవాణి మాతాజీ, సునీల్ రాటి ప్రభు జి, డి.నరసింహులు, కె.శ్రీనివాస్, పోశెట్టిగౌడ్ భక్తులు పాల్గొన్నారు.

## మన్యం జిల్లాలో విషాదం.. ఏనుగుల దాడిలో వ్యక్తి మృతి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

మన్యం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఏనుగుల దాడిలో వ్యక్తి మృతి చెందారు. కొమరాడ మండలం వన్నాంకు చెందిన వాన శివనాయుడు అనే వ్యక్తి స్థానిక వాగులో స్నానం చేశారు. అనంతరం అరటి తోటలోకి వెళ్లారు. అక్కడే ఉన్న ఏనుగులు ఒక్కసారిగా శివనాయుడుపై దాడి చేశాయి. విచక్షణారహితంగా తొండంతో కొడుతూ, కాలుతో తొక్కుతూ చంపేశాయి. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయాయి. శివనాయుడు మృతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలంచారు. శివనాయుడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే అరటి తోటలోకి తరచూ ఏనుగులు వస్తున్నాయని, వాటిని గమనించకుండా వెళ్లి ఇప్పటికే చాలా మంది మృత్యువాత పడ్డారని స్థానికులు చెబుతున్నారు. ఎప్పుడు ఏనుగులు తమ ఊరిపై పడతాయోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అరటి తోటలోకి ఏనుగులు రాకుండా అటవీ శాఖ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం, 27-08-2024




## ఒకే గ్రామానికి రెండు మండలాలు

### అభివృద్ధికి ఆవడ దూరంలో ఆగ్రామం

### సొంత ఖర్చులతో బాటకు మొరం పోయిస్తున్న మన్నే వీరయ్య

టైమ్స్ అఫ్ వార్త, నాగారం



నాగారం మండలం పేరబోయిన గూడెం గ్రామపంచాయతీలో గల గొల్లగూడెం (కంచుగాంట్ల గూడెం)కు అభివృద్ధి కరువైంది అని అక్కడి రోడ్లు చెప్పకనే చెపుతున్నాయి. గొల్లగూడెం గ్రామానికి చెందిన మన్నె వీరయ్య వారి గుడానికి వెళ్లి దారి సరిగ్గా లేకపోవడంతో వారి సొంత డబ్బులతో మొరం పోయించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గూడెంలొ సగం ఓట్లు జాజిరెడ్డిగూడెం మండలానికి సగం ఓట్లు నాగారం మండలానికి ఉండడం వలన మా గ్రామన్ని ఎవ్వరు పట్టించుకోవడం లేదన్నారు. రాజకీయ నాయకులు కేవలం ఎలక్షన్లాప్పుడు మాత్రమే మా గ్రామానికి వొస్తరు తరువాత మమ్ముల్ని పట్టించుకునే నాథుడే లేడు అని అన్నారు. మా గ్రామం నుండి పిల్లలు బడికి పోవాలన్న వైద్యం కోసం ఆసుపత్రి కి వెళ్లాలన్న చాలా ఇబ్బంది అయితుంది అని అన్నారు. గత ప్రభుత్వం వర్ధమానుకోట నుండి మా ఊరు మీదుగా జాజిరెడ్డిగూడెం వరకు రోడ్ మంజూరు అయింది అని శెంకుస్థాపన చేసినారు కానీ ఇప్పటి వరకు రోడ్ పనులు మొదలు కాలేదన్నారు. ప్రస్తుత పాలకులు అయినా మాకు రోడ్ వేయించాలని వారు కోరినారు. ఈ కార్యక్రమంలో పెరబోయిన నాగరాజు రమ్మల్లు నరేష్ తదితరు పాల్గొన్నారు.

## మాక్లూర్ మండల పలు గ్రామాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల పలుగ్రామాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవులు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. పలుగ్రామాలలో భక్తులు శ్రీకృష్ణ ఆలయంల లో ఉదయం నుండి ప్రత్యేక పూజలుచేసి అభిషేకాలు నిర్వహించారు. పూలుపండ్లతో, పలురకాల తీపి వంటలుచేసి, స్వామివారికి నైవేద్యంగా అర్పించారు. గోపాల కలువను విధులగుండా ఊరేగించి,ఉట్టి కార్యక్రమం నిర్వహించారు ఉట్టి కార్యక్రమంలో యువ త పోటీపడ్డారు. గెలుపొందివారికి యాదవ సంఘాల ఆధ్వర్యంలో పెద్దలు నగదు బహుమతులు అందించారు. మండలంలోని గోటు ముకుల, మామిడిపల్లి,చిన్నాపూర్, మదన్ పల్లి, ముత్యంపల్లి, బోర్గం, ముల్లంగి, చికిలి, వల్బ పూర్, గ్రామాలతో పాటు, మాక్లూర్ కేంద్రములో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవ సంఘం ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా చిన్నారుల వేషాధారణ, చూపరులను ఆకట్టుకున్నాయి.అన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, యువతులు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కలకత్తా హత్యాచార ఘటనలు పునరవృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

### టి.జుడా.రాష్ట్ర చైర్ పర్సన్ డాక్టర్ దుబ్యాల శ్రీనాథ్

### ఏకశిలా పార్కులో జూనియర్ డాక్టర్లు, విద్యార్థుల ర్యాలీ




టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో గల ఆర్.జి.కార్. ఆస్పత్రిలో ట్రైనీ వైద్యురాలీపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన చాలా అమానుషమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టి విద్యార్థినులకు, స్త్రీలకు రక్షణ కల్పించాలని తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (టీజేయూడిఎ) రాష్ట్ర చైర్ పర్సన్ దుబ్యాల శ్రీనాథ్ కేంద్ర, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండలోని ఏకశిలా పార్కులో కలకత్తా ఆర్జికార్ ఆస్పత్రిలో అత్యాచారానికి గురై, ప్రాణాలు కోల్పోయిన ట్రైనీ విద్యార్థినికి న్యాయం జరిపించాలని కోరుతూ తెలంగాణ జూనియర్ డాక్టర్లు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, కార్నర్ మీటింగ్ నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఎంజీఎంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూనే, డ్యూటీ ముగించుకున్న తర్వాత సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను గత పది రోజులుగా చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు.) రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ బి.నరసింహారావు పాల్గొని, సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కాలేజ్ (కే.ఎం.సి)జూనియర్ డాక్టర్లు డాక్టర్ లోకేష్, డాక్టర్ కశ్యాబ్, డాక్టర్ కావ్య, డాక్టర్ నిఖిల్, డాక్టర్ దివ్య, డాక్టర్ అష్రాఫ్, డాక్టర్ అమిత్, డాక్టర్ భవ్య, డాక్టర్ నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



వర్ధన్నపేట పట్టణకేంద్రం యాదవ సంఘం ఆధ్వర్యంలో..



ఇల్లంద రాజరాజేశ్వర పరపతి సంఘం ఆధ్వర్యంలో..



ఇల్లంద కాకతీయ పాఠశాలలో..

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్ధన్నపేట పట్టణకేంద్రంలో, ఇల్లంద గ్రామంలో శ్రీ కృష్ణిని జన్మదినం సందర్భంగా సోమవారం కన్నులపండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

### వర్ధన్నపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో...

వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని బొడ్రాయి వద్ద యాదవ సంఘం అధ్యక్షులు సిలివేరు కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా టెస్కాబ్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు హాజరై, శ్రీ కృష్ణుడు విగ్రహానికి పూలమాల వేసి, వేద పండితులు కలకోట గోపాలాచార్యులు వేద మంత్రములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టె వేడుకలకు మహిళలు, యువకులు, పట్టణ ప్రజలు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. పలువురు చిన్నారులు శ్రీ కృష్ణుడు, రాధా, గోపికల వేషాధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఏలెందర్ రెడ్డి, ఎస్సైలు ప్రవీణ్ కుమార్, రాజు, కౌన్సిలర్స్ మంచాల రామకృష్ణ యాదవ్, సమ్మెట సుదీర్, తోటకూరి రాజమణి, యాదవ సంఘం నాయకులు బక్కతట్ల దూడాలు యాదవ్, గండు సమ్మయ్య యాదవ్, బక్కతట్ల రాజు యాదవ్, చందు సాయిలు యాదవ్, కందుగుల నర్సయ్య యాదవ్, సిలివేరు శ్రీధర్ యాదవ్, సీతాలే చంద్రశేఖర్ యాదవ్, బక్కతట్ల చిన్న లింగయ్య యాదవ్, మద్దెబోయిన సోమయ్య యాదవ్, సింగరబోయిన కృష్ణమూర్తి యాదవ్, రాజబోయిన చిన్న మల్లయ్య యాదవ్, రాజబోయిన ఎర్ర మల్లయ్య యాదవ్, మేకల కొమురయ్య యాదవ్, పెద్దబోయిన కొమురయ్య యాదవ్, జక్కులసాయి తదితరులు పాల్గొన్నారు.

### ఇల్లంద గ్రామంలో..

ఇల్లంద గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర పరపతి సంఘం అధ్యక్షుడు బూర రమేష్, ఉపాధ్యక్షుడు సట్ల సుభాష్ ఆద్వర్యంలో కాలని వాసులందరు కలిసి శ్రీ కృష్ణాష్టమి వేడుకలు, ఉట్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంచాల కుమారస్వామి, లక్ష్మణ్, మామిడాల నాగేష్, రాజు, తుమ్మల సాంబయ్య, నాంపెల్లి రాజు, విశ్వరూపచారి, పెద్దగోని కోటి, అంబటి రాజు, చేరాలు, కాలనివాసులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



గోపిక వేషధారణలో చిన్నారి

### కాకతీయ స్కూల్ పాఠశాలలో..



ఇల్లంద అంగన్వాడీ కేంద్రాలలో...

ఇల్లంద గ్రామంలోని కాకతీయ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు (విద్యార్థులు) గోపి, గోపికల వేషధారణలలో ఉత్సాహంగా పాల్గొని అలరించారు. గోపి, గోపికల వేషధారణలలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. చిన్ని కృష్ణుని వేషధారణలో ఉట్టి కొట్టి చిన్నారులు ఉత్సాహంగా గడిపారు. చిన్నారుల వేషధారణ చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గొడిశాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు సదానందం, సాయిలు, శివుడు, అరవింద్, విద్యార్దులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రాలలో...

ఇల్లంద గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఉట్ల పండుగలో పాల్గొనీ, అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బేతి మాధవి, ఆయాలు కవిత, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో బాలవికాస సేవలు అభినందనీయం

### ప్రముఖ వైద్యురాలు డాక్టర్ నిఖత్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ నిఖత్ అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామ వేదికలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ ఆసుపత్రి వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ నిఖత్ మాట్లాడుతూ.... ప్రజారోగ్యం కోసం వివిధ గ్రామాల్లో బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యుల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సామాజిక స్పృహతో గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ శిబిరంలో 200 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పిఆర్వో సుభాష్, పాషా, సిస్టర్స్ ప్రసన్న, కృష్ణవేణి, బాలవికాస ప్రతినిధులు ఫాతిమా, స్వాతి, అనురాధ, చందన తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ లేకుండానే..

### కారు నడవడం అద్భుతం : ఐఐటీ హైదరాబాద్ సందర్శనలో ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



డ్రైవర్ లేకుండా వాహనాలు నడవడం ఓ అద్భుతమని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోని ఐఐటీ హైదరాబాద్‌ను సోమవారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో కలిసి మంత్రి సందర్శించారు. తిహాన్ వేదికగా జపాన్‌కు చెందిన సుజుకీ కంపెనీ సహకారంతో నూతనంగా తయారు చేసిన డ్రైవర్ లేని కారును పరిశీలించారు. జగ్గారెడ్డితో కలిసి క్యాంపస్‌లో డ్రైవర్ లేకుండా నడిచే వాహనంలో మంత్రి ప్రయాణించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ సమస్యను అధిగమించేలా అనేక పరిశోధనలు చేస్తున్నట్టు తెలిపారు. మూడేండ్ల సుదీర్ఘ పరిశోధనల తర్వాత డ్రైవర్ లేకుండా నడిచే వాహనాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకురావడం గొప్ప విషయమన్నారు. ఇందుకు కృషి చేసిన ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్‌తో పాటు పరిశోధకుల బృందాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మరిన్ని సరికొత్త పరిశోధనలను ఐఐటీ హైదరాబాద్ వేదికగా ముందుకు తీసుకొస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ మూర్తి, జపాన్ సుజుకీ మోటార్స్ కంపెనీ ప్రతినిధి, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతలపై అవగాహన

### వాహనదారులకు లైసెన్స్, హెల్మెట్, వాహనపత్రాలు తప్పనిసరి.. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహనపత్రాలు, సీటుబెల్ట్, హెల్మెట్ లను తప్పనిసరిగా కలిగి ఉండాలి. వాహనాలు నడిపేటప్పుడు మద్యం, అతివేగం లేకుండా సురక్షితంగా వాహనదారులు గమ్యం చేరాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య వాహనదారులను (ప్రజలను) కోరారు. సోమవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ సెంటర్ లో వాహనదారులకు, గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతలపై వర్ధన్నపేట పోలీసులు ఏసిపి నర్సయ్య, సిఐ కొమ్మూరి శ్రీనివాసరావు, ఎస్సై ప్రవీణ్ కుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లో మద్యం సేవించకుండా, అతివేగం లేకుండా వాహన పత్రాలను కలిగి, ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా గమ్యం చేరాలన్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే కుటుంబాలు రోడ్డున పడి, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటారనీ అన్నారు. మైనర్ డ్రైవింగ్ నేరం. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువత మత్తుకు బానిసలై, చిన్న వయసులోనే తమ భవిష్యత్తును కోల్పోతున్నారని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వెంట నే పోలీసులకు సమాచారం అందించి, పోలీసుల సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలో రోడ్ ప్రమాదాలు జరగకుండా వీలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏలీయా, పాషా, వాహనదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం, 27-08-2024



## సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టించిన మేఘ శ్రీ ఆస్పత్రి



### మేఘ శ్రీ ఆస్పత్రిపై కేసు నమోదు చేసిన సిఐడి




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకొన్న పేద ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం కొంతమేర ఆర్థిక సహాయం అందించేందుకు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం ఆలోచనలతో పక్కదారి పట్టాయి. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి అక్రమార్కుల భరతం పట్టేందుకు సిఐడిని నియమించగా జిల్లాల్లో పలు ఆస్పత్రిలో సిఐడి నిర్వహించిన తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. పలు ఆస్పత్రిలో వైద్యం చేయకుండానే లక్షల్లో బిల్లులు కాజేసినట్టు వారి ప్రాథమిక విచారణలో తేలింది. ఇందులో భాగంగా ఖమ్మం పట్టణ కేంద్రంలోని పలు ప్రముఖ ఆస్పత్రితో పాటు బోనకల్ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న మేఘ శ్రీ ఆస్పత్రి కూడా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పక్కదారి పట్టినట్లుగా కేసు నమోదు అయింది. ఈ ప్రైవేట్ ఆస్పత్రిలో ఎంత మేరా అవినీతి జరిగిందో పూర్తిస్థాయి విచారణలో తేలనుంది. పేద ప్రజలకు ఆసరాగా ఉండాల్సిన పథకాన్ని ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యాలు కాసులకు కక్కుర్తి పడి దొడ్డిదారిన తమ జేబులు నింపుకోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇలాంటి ఆస్పత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఆస్పత్రి లైసెన్స్ రద్దు చేయాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## భువనగిరిలో ఘనంగా
# వాడవాడ బోనాల పండుగలు

### గ్రామ దేవతలైన తల్లిపోచమ్మ మారెమ్మ, ఎల్లమ్మలకు పడిగెల రేణుక, మహిళలు సమర్పించిన బోనాలు



టైమ్స్ ఆఫ్ వార్త : యాదాద్రి

శ్రావణమాసం చివరి ఆదివారం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో అంగరంగ వైభవంగా గ్రామ దేవతలైన తల్లి పోచమ్మ, మారెమ్మ, ఎల్లమ్మ లకు మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఆదివారం సమర్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ లతో పాటు అనేకమంది మహిళలు అమ్మవార్ల దేవాలయాల ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి మాత్ర అమ్మవార్లకు నైవేద్యం బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

**భోజనం అంటే బోనం ..**

**అమ్మవారికి సమర్పించే నైవేద్యం**

ఆషాఢ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వెళ్తుందని భక్తుల నమ్మకం. అందుకే ఈ సమయాలలో మహిళా భక్తురాలు అమ్మవారిని దర్శించుకుని తమ సొంత కూతురు తమ ఇంటికి వచ్చిన భావనతో భక్తిశ్రద్ధలతో ప్రేమాను రాగాలతో బోనాలను ఆహార నైవేద్యంగా సమర్పిస్తారు. పూర్వం ఈ బోనాల పండుగ రోజున దుష్టశక్తులను పాల ద్రవ్యదానికి ఆలయ ప్రాంగణంలో ఒక దున్నపోతును బలి ఇచ్చే వారు. కాలానుగుణంగా అమ్మ వార్ల ఆలయాల రంగనాలలో భక్తులు దున్నపోతులకు బలి ఇచ్చే బదులు కోడిపుంజులను ఆనవాయితీగా మారింది. బోనాలను తీసుకెళ్తున్న మహిళలను దేవి అమ్మవారు ఆవరిస్తారన్న నమ్మకం భక్తుల్లో కలుగుతుంది.

**పట్టణ ప్రజలు సుఖ సంతోషాలు,**

**ఆయురారోగ్యాలతో ఉండాలి :**

**పడిగల రేణుక**

శ్రావణమాసం ఆఖరి ఆదివారం రోజున భవాని పట్టణంలోని వివిధ వార్డులలో మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మున్సిపల్ కౌన్సిలర్ పడిగల రేణుక తెలిపారు. పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేందుకు అమ్మవార్ల తో కోరుకోవడం జరిగిందని పడగల రేణుక తెలిపారు. అంతేగాక తెలంగాణ సాంప్రదాయ సంస్కృతలకు చిహ్నంగా భావితరాల కు తెలియజేసే విధంగా అంగరంగ వైభవంగా మహిళలు బోనాల పండుగ నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో బర్రె మహేందర్, గాయపాక స్వామి, గంగారం రమేష్, గాయపాక వెంకటేష్, మర్రి ప్రభాకర్ ప్రవీణ్, నరేష్ సాయి, దాసరి మధు, నోముల మల్లేష్ తోపాటు పెద్ద ఎత్తున మహిళలు బోనాలతో ప్రదర్శన గా వెళ్లి సమర్పించారు.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కారులో తరలిస్తున్న డ్రగ్స్‌ను బోయిన్‌పల్లి, హెచ్‌న్యూ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి యాంఫెటమైన్ డ్రగ్స్ 8.5కిలోల డ్రగ్స్, కారు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ రూ. 8కోట్లు ఉంటుంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ఐసిసిసిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎపిలోని బిట్రగుంటకు చెందిన కుంచాల నాగరాజు అలియాస్ నాగరాజు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో ఉంటున్నాడు, ఆశగోని వినోద్ కుమార్, దుండిగల్‌కు చెందిన కుంతి శ్రీశైలం డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. శ్రీశైలం పరారీలో ఉన్నాడు. కుంచాల నాగరాజు పతోతరగతి వరకు చదువుకున్నాడు. త ర్వాత తాపీమేస్త్రీ పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే డ్రగ్స్ తయారు చేసే గోసుకొండ అంజిరెడ్డి పరిచయం ఏర్పడింది. అంజిరెడ్డి తను పనులు చేయాలని నాగరాజుకు చెప్పడంతో అతడి ఫంక్షన్ హాల్స్, ఫ్యాక్టరీ పనులు, గోడౌన్లను కట్టాడు. ఇద్దరి మధ్య సన్నిహితం ఏర్పడడంతో అంజిరెడ్డి ఆల్ఫాజోలం తయారు చేసి కల్లుదుకాణాలకు విక్రయించడం గమనించాడు. అతడి వద్ద ఆల్ఫాజోలం కొందరు కొనుగోలు చేసి సులభంగా డబ్బులు సంపాధించాడం చూశాడు. తనతో చేతులు కలిపితే సులభంగా డబ్బులు సంపాదించవచ్చని అంజిరెడ్డి, నాగరాజుకు చెప్పాడు. దీనికి నాగరాజు అంగీకరించడంతో జూన్,2024న అంజిరెడ్డి, నాగరాజును బొంతపల్లికి పిలించాడు, మూడు బ్యాగుల్లో ఉన్న డ్రగ్స్‌ను ఇచ్చి వాటిని తాను చెప్పిన వారికి డెలివరీ చేయాలని చెప్పాడు. డ్రగ్స్ తీసుకుని బయలుదేరిన నాగరాజు, అంజిరెడ్డి చెప్పిన వ్యక్తికి ఇచ్చాడు. ఈ నేపథ్యంలోనే హెచ్‌న్యూ పోలీసులు గుమ్మిడాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని అంజిరెడ్డి ఫ్యాక్టరీపై దాడి చేసి ఆల్ఫాజోలును స్వాధీనం చేసుకుని అతడిని జైలుకు పంపించారు. తర్వాత నాగరాజుకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో అంజిరెడ్డి తయారు చేసిన డ్రగ్స్ యాంఫెటమైన్ 8.5కిలోలను అవసరం ఉన్న వారికి విక్రయించాలని ప్లాన్ వేశాడు. దీని కోసం వినోద్‌కుమార్, శ్రీశైలంను సంప్రదించాడు. ముగ్గురు కలిసి డ్రగ్స్ హైదరాబాద్‌కు తీసుకురావడానికి ప్లాన్ వేశారు. ఆదివారం సాయంత్రం మహేంద్ర జైలో కారులో డ్రగ్స్ పెట్టుకుని నగరానికి బయలుదేరారు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో సుచిత్ర చౌరస్తా నుంచి ప్యారడైజ్ వైపు వస్తుండగా వారిని పోలీసులు వెంబడించి బోయిన్‌పల్లి వద్ద అదుపులోకి తీసుకున్నారు.

### బానిసను చేస్తుంది

యాంఫెటమైన్ డ్రగ్స్‌ను ఎక్కువగా కూల్‌డ్రింక్స్‌లో కలిసి ఇస్తుంటారు. డ్రగ్స్‌కు బానిసలుగా చేసేందుకు ముందుగా దీనిని ఇస్తుంటారు, దీనితోనే ఎండిఎంఎ డ్రగ్స్‌ను తయారు చేస్తుంటారు. ఒక్కసారి యాంఫెటమైన్‌ను తీసుకుంటే దానికి బానిసలుగా మారుతారు.

## హిందువులకు యోగి ఆదిత్యానాథ్ హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



హిందువులంతా సంఘటితంగా ఉండాలి , లేకపోతే బంగ్లాదేశ్ మాదిరి పరిణామాలు ఇక్కడా జరుగుతాయని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతున్నాయి. దీనిని గమనించి అయినా హిందువులంతా ఒక్క తాటిపై నిలవాల్సి ఉందని తెలిపారు. సోమవారం ఆయన ఆగ్రాలో ఓ కార్యక్రమంలో మాట్లాడారు. భాటేంగే తో ఖాటేంగే అని ఫక్కా యుపి హిందీ యాస్‌లో సిఎం తెలిపారు. పార్టీలు , వర్గాలు పేరిట హిందువులు విడిపోవడం జరిగితే , దుష్ఫలితాలు చూడాల్సి వస్తుందన్నారు. సంఘటితంగా ఉండటమే మన జాగరూకత అన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల ప్రతిపక్షాలు పెదవివిప్పక పోవడం దారుణం అన్నారు. అక్కడి దురాగతాలను ఖండించాల్సిన అవసరం లేదా? అని నిలదీశారు. విడిపోతే పడిపోవడం ఖాయం అన్నారు. మన వైఖరితోనే మనం ఊచకోతలకు గురి అయితే ఇంతకంటే దారుణం ఉంటుందా? అని ప్రశ్నించారు. ఆగ్రాలో అమరవీరుడు దుర్గాదాస్ రాథోడ్ విగ్రహం ఆవిష్కరణ తరువాతి సభలో ఆయన మాట్లాడారు. 17వ శతాబ్ధంలో మొఘలు చక్రవర్తి ఔరంగజేబుతో పోరు సల్పిన రాథోడ్‌ను యోగి స్మరించుకున్నారు. దేశం అన్నింటికంటే మిన్న , దేశాన్ని మించినది లేదని, మనం చరిత్ర నుంచి ఎంతో తెలుసుకుని తీరాలి. తప్పిదాలకు దారి ఇవ్వరాదని పిలుపు నిచ్చారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066